నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిర్మల్

మంగళవారం 21 నవంబర్ 2023
TUESDAY, NOVEMBER 21, 2023

NIRMAL

పేజీలు : 8
PAGES




# ధరణి పోర్టల్‌ను తీసేస్తే.. దళారీ వ్యవస్థే..

## పాత పద్ధతి పునరావృతమైతే రైతన్నలకు అరిగోసే..

.. మధ్యపేజీలో

- పైరవీలు, లంచాలు, పట్వారీ వ్యవస్థ మళ్లీ పుట్టుకొస్తాయి..
- భూ సంస్కరణలను సమాధి చేయాలని చూస్తున్న కాంగ్రెస్
- రైతుతోపాటు, కౌలుదారులకు హక్కులు కల్పిస్తే అధోగతే..
- ధరణే బాగుందని నినదిస్తున్న కర్షకలోకం

**దశాబ్దాల తరబడి** భూ రికార్డుల గజి బిజి, గందరగోళానికి చరమగీతం పాడుతూ.. రైతన్నల శ్రేయస్సే లక్ష్యంగా.. భూ పరిపాలనలో కొత్త శకానికి నాంది పలుకుతూ.. యావత్ దేశానికే మార్గదర్శనంగా నిలుస్తూ.. అత్యంత పారదర్శకంగా, సులువుగా, వేగంగా భూ రిజిస్ట్రేషన్లు కావడానికి తీసుకొచ్చిన 'ధరణి' పోర్టల్‌ను ఎత్తేయడానికి కాంగ్రెసోళ్లు కుట్రలు పన్నుతున్నరు. మళ్లీ పాత పద్ధతైన పటేల్, పట్వారీ, దళారీ వ్యవస్థను తీసుకొస్తామని ప్రకటనలు చేస్తున్నరు. గతంలో భూ రిజిస్ట్రేషన్లు కావడానికి ఏండ్ల తరబడి తహసీల్దార్, రిజిస్ట్రేషన్ కార్యాలయాల చుట్టూ తిరిగినా పని అయ్యేది కాదు. చేయి తడపందే ఫైలు ముందుకు కదిలేది కాదు. ఒకరి పేరిట ఉన్న భూములను పట్టాదారుకు తెలియకుండా పలుకుబడి ఉన్న వ్యక్తుల పేరిట రిజిస్ట్రేషన్ చేసేవారు. ప్రస్తుతం రైతుతోపాటు కౌలుదారుకు కూడా హక్కులు కల్పిస్తామని కాంగ్రెసోళ్లు ప్రకటనలు చేయడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీఎం కేసీఆర్ తెచ్చిన ధరణే బాగుందని అన్నదాతలు ముక్తకంఠంతో నినదిస్తున్నారు.

**- ఆదిలాబాద్/నిర్మల్, నవంబర్ 20 (నమస్తే తెలంగాణ)**



### ధరణి ఉండాల్సిందే..

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 20 : నా పేరు పెందూర్ వసంత్. మాది ఆదిలాబాద్ రూరల్ మండలంలోని చింతగూడ. మాది ఉమ్మడి కుటుంబం. తల్లిదండ్రులు ఆనందరావు, రత్నాబాయి. ముగ్గురు అన్నదమ్ములం (సుధాకర్, వసంత్, గణేశ్). అందరికీ పెండ్లిళ్లు కావడంతో మా తండ్రి ఆనందరావు పేరిట పదెకరాలు ఉండగా.. మా తల్లి, మా అన్నదమ్ముల పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనుకున్నం. గత నెల ఆదిలాబాద్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లినం. ధరణి పోర్టల్‌లో దరఖాస్తు చేసుకుంటే మరుసటి రోజు రమ్మన్నరు. మా తండ్రి పేరిట ఉన్న భూమిని అన్న సుధాకర్ పేరిట రెండెకరాలు, నా(వసంత్) పేరిట ఎకరంన్నర, మా తమ్ముడు గణేశ్ పేరిట ఎకరంన్నర, మా తల్లి రత్నాబాయి పేరిట ఐదెకరాలు రిజిస్ట్రేషన్ చేశారు. ఈ ప్రక్రియ అంతా అరగంటలోపే పూర్తి చేసి, భూమి పట్టా ఇచ్చారు. మా తండ్రి ఆశ్చర్యానికి గురయ్యాడు. గతంలో భూమి రిజిస్ట్రేషన్ కావాలంటే సంవత్సరాలు పట్టేదని చెప్పాడు. చాలా డబ్బులు ఖర్చయ్యేవని తెలిపాడు. తొందరగా కావడంతో మా తండ్రితోపాటు మేము కూడా చాలా సంతోషించాం. ఇటువంటి ధరణిని తీసేయాలని చూస్తున్న కాంగ్రెసోళ్లకు తగిన బుద్ధి చెబుతాం.

# కరెంట్‌పై కాంగ్రెస్‌ది కుట్రే

.. మధ్యపేజీలో

- 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుమంటున్నరు .. మరి డబ్బులు ఎవ్వడియ్యాలె?
- మాపై ఎందుకింత కక్ష..
- కాంగ్రెస్ నేతల తీరుపై అన్నదాతల ఆగ్రహం
- 24 గంటల కరెంటిచ్చే బీఆర్ఎస్‌నే గెలిపించుకుంటమంటున్న భూమి పుత్రులు




**'కాంగ్రెసోళ్లు ఎట్లైనా** ఎన్నికల్లో గెలవాలని 24 గంటల కరెంట్‌పై కుట్రలు చేస్తున్నరు. తప్పుడు హామీలు ఇస్తున్నరు. ఎవుసానికి మూడు గంటలు కరంట్ చాలంటున్నరు. గట్లయితే పంట ఎట్లా తీసుడో చెప్పాలె. గట్టిగ మాట్లాడితే.. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టమంటున్నరు. రైతులు గంత పెద్ద మోటర్లు వాడుతరా..? వాడితే ఇప్పుడు పెట్టిన ట్రాన్స్‌ఫార్మర్లు ఉంటయా..? పైపులైన్లు సరిపోతయా? గా ఖర్చులన్నీ ఎవ్వడియ్యాలె. నెల రోజుల్లోనే మూడు మాటలు మాట్లాడిన్రు. నిజానికి ఇప్పుడు మాకు కావాల్సినంత కరెంటు ఉంది. రంది లేకుంట ఎవుసం చేసుకుంటున్నం. నాటి బాధలన్నీ మర్చిపోయి సంతోషంగా ఉన్నం. మీ పాలన వద్దని బండకేసి కొట్టిన కూడా బుద్ధిరాలె. ఇప్పుడు మళ్లచ్చి పూటకో మాట మాట్లాడి మా బతుకులు ఆగం జేయాలని చూస్తున్రు.' అని రైతులు హస్తం పార్టీపై మండిపడుతున్నారు. మళ్లోసారి నమ్మి మోసపోయే ప్రసక్తే లేదని, మా బతుకులకు భరోసా ఇచ్చిన బీఆర్ఎస్ సర్కారునే మళ్లీ గెలిపించుకుంటామని స్పష్టం చేస్తున్నారు.

**- ఆదిలాబాద్ /నిర్మల్, నవంబర్ 20(నమస్తే తెలంగాణ)**



### 10 హెచ్‌పీ మోటరు కొనాలంటే లక్ష అవుతయ్..

నా పేరు సప్నిల్. మాది ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలోని హస్నాపూర్. నేను ఎవుసం చేస్తా. నాకు ఐదెకరాల భూమి ఉంది. బావికి 3 హెచ్‌పీ మోటరు పెట్టి నీరు పారిస్తా. 24 గంటల కరెంటు ఉండడంతో ఎప్పుడు పడితే అప్పుడు వెళ్లి చేలకు నీరు పెడుతున్న. కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంటు ఇస్తే ఎలా సరిపోతది. ఇంకా 10 హెచ్‌పీ మోటరు పెడుతరని అంటున్నరు. ఒక్కో మోటర్ కొనాలంటే లక్ష రూపాయలు అవుతయి. ఈ ఖర్చంత ఎవరు భరిస్తరు. సరే.. ఒక్కటేసారి ఈ మోటర్లతో నీటిని తోడితే భూమి లోపల నీరు అయిపోతది. మళ్లీ ఊరడానికి చాలా సమయం పడుతది. అప్పటివరకు పంటలు ఎండిపోయి, నష్టపోవాల్సి వస్తది. ఇంకా.. ట్రాన్స్‌ఫార్మర్ మీద భారం పడి పేలిపోవడంతోపాటు కొన్ని సందర్భాలలో సబ్‌స్టేషన్ కూడా కాలిపోయే ప్రమాదం ఉంది. మాకు మాత్రం 24 గంటల కరెంటే కావాలి.. మా కేసీఆరే మళ్లీ సీఎం కావాలి.

# కారు.. హుషారు..

- ప్రచారంలో ఉత్సాహంగా దూసుకుపోతున్న గులాబీ దళం
- బీఆర్ఎస్ అభ్యర్థులకు బ్రహ్మరథం..

.. లోపలి పేజీల్లో



జైనథ్ : బేల మండలంలోని జునోనిలో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి జోగు రామన్న



సారంగాపూర్ : గిరిజన మహిళలతో కలిసి జైతెలంగాణ నినాదాలు చేస్తున్న నిర్మల్ అభ్యర్థి, మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి